

**మధ్యతరగతికి శృంగారం కూడా నిషిద్ధమా? పరిస్థితులు నిషేధాన్నే విధిస్తున్నాయి. ప్రశాంతంగా, హాయిగా వెన్నెల రాత్రి ఏకాంతంగా ప్రణయడోలికల్లో మునిగితేలే అవకాశం మధ్యతరగతి జంటలకు ఒక మధురస్వప్నం. ఈ స్వప్నాన్ని ఫలింపచేసుకునే క్రమంలో వారు ఎన్ని మజిలీలు దాటాల్సి వస్తుందో లలితమైన శైలిలో విప్పి చెప్పిన కథ ఇది.**

# ఏకాంతం





## పంతంగి రవీంద్ర శ్రీనివాస్

"ష...ష..." మెల్లిగా పిలిచాడు సాగర్.

"సారీ!" చిన్నగా చెప్పింది జ్యోతి.

మధ్యలో పడుకున్న పిల్లలు మెసలుతున్నారు. ఎప్పుడు సడన్‌గా లేచి 'డాడీ! యూరిన'నో, 'మమ్మీ! వాటర'నో అంటారన్న సంశయం ఆ దంపతులను తొలుస్తోంది. డబుల్‌కాట్ చివరకు పడుకోబెడ్తే కిందపడ్తారనో, గోడమూలకు పడుకోబెడ్తే దోమలు కుడ్తాయనో, గాలి సరిగ్గా తగలదేమోనని ఇద్దరి మధ్యా ఎడ్జస్ట్ చేస్తుంటారు ఇద్దరు పిల్లలను. ఎదుగుతోన్న పిల్లలనీ, ఇప్పుడిప్పుడే అన్నీ అర్థం చేసుకుంటున్నారనీ, తమ 'అవసరాలు' తీర్చుకోవడానికి 'గుట్టు' అవసరమని, 'చప్పుడు' కాని వేళల్లో తమ 'వాంఛ' తీర్చు కుంటుంటారు వారు.

ఎంతైనా ఉప్పు,కారం తినే శరీరం కనుక, వయసు కూడా దాటనివారు కనుక ఇంకా కోర్కెలు చావలేదు. అయితే, పిల్లలు ఎదుగుతూన్న కొద్దీ అంతగా 'ఫ్రీ' ఉండటం లేదు తమ మధ్య. అదొక్కటే పెద్ద అసౌకర్యం వారికి.

పట్టుమని పదేళ్ళు కాలేదు సాగర్, జ్యోతిలకు వివాహమై. తగిన జాగ్రత్తలు తీసుకోని కారణంగా పెళ్ళయిన ఏడాదికే పాప, మరో సంవత్సరానికే బాబు పుట్టుకు వచ్చారు. దాంతో సంసార బాధ్యతలు ఎక్కువయ్యాయి. చేస్తున్నది గుమస్తా ఉద్యోగమే అయినా బాదరబందీలు లేనివాడు కనుక అంతగా సమస్యలు లేని వ్యక్తి సాగర్. తనకొచ్చే జీతంలోనే పొదుపుగా జీవితం నెట్టుకొస్తున్నాడు. వెనకాతల ఆస్తిపాస్తులు, ఉండటానికో 'స్వంత' గూడు లేకపోయినా, అతని ఉద్యోగం చూసి, కూతురు సుఖపడుతుందని జ్యోతిని ఇచ్చి పెళ్ళి చేశాడు ఆమె తండ్రి.

పెళ్ళయిన మొదటి సంవత్సరంలో సంసార సుఖాన్ని కావలసినంత 'జుర్రు'కున్నాడు సాగర్. పిల్లలు పుట్టాక అతని ఆత్రానికి కొద్దిగా బ్రేకుపడింది. పిల్లల పసితనం నుంచే అతని విహారానికి అంతరాయం కలగసాగింది.

"డార్లింగ్..." ప్రేమగా గొణిగాడు సాగర్.

"మీరే ఇటురండి..." కుడిచేయి ఇద్దరిపిల్లల మీదుగా చాపి అతన్ని తట్టింది జ్యోతి.

పిల్లలిద్దర్నీ కొద్దిగా జరిపి, ఆ జరపడం వల్ల తన మీద పడ్డ బాబు కాలును చిన్నగా జరిపి, గోడవారగా పడుకున్న భార్యామణి దరిచేరాడు సాగర్. ఎంతో 'ఇరుకు' అన్పించిందతనికి.

కొద్దిగా విశాలమైన ఇల్లు తీసుకుందామని ఎప్పట్నుంచో అనుకుంటున్నాడతను. అయితే, సిటీలో అద్దెలు తలచుకుంటుంటేనే గుండెగుభిల్లుమంటూంది. తన స్తోమతకు బెడ్‌రూం-కమ్- హాల్ అయిన ఆ గది మరోచిన్నసైజు కిచెన్ కలిగిన ఆ 'చిరు'గృహమే తగినదిగా భావించ సాగాడు. అయితే, మధ్యతరగతి ఉద్యోగికి కోర్కెలు తక్కువ వుండవు. అయితే అవి సజావుగా, ఆనందంగా తీరే మార్గమే వుండదు.

శ్రీవారు తనను చేరే సమయానికీ శృంగారానికి ఆయత్తమైంది జ్యోతి. ఆత్రుతగా, ఆత్రంగా తన పెదవులను గట్టిగా చుంబించిన అతన్ని వారించింది.

"ఏంటా చప్పుడు? అవతల పిల్లలు లేస్తారు-" అంటూ.

దాంతో 'మూడ్'ఫేడవుట్ అవుతూండగా - తిరిగి బలవంతంగా కోర్కెను అదుపులోకి తెచ్చుకుంటూ - తన 'కోర్కె'ను తీర్చుకున్నాడా మానవుడు.

"ఛీ... నాకు 'మూడ్'వచ్చేసరికి..."గొణుగుతుందామె అసంతృప్తిగా-

"ఏం చేయమంటావ్ జ్యోతీ!! పిల్లలు ఎక్కడ లేస్తారేమోనని..." సంశయంగా అంటూ- తన పూర్వస్థానంలోకి వెళ్ళిపడుకున్నాడతను.

ఆమెకు ఎంతో కోర్కెగా ఉంటుంది - తాళికట్టినవానికి ఏకాంతంలో సర్వం వొలిచి, సర్వస్వం అర్పించాలని...అనంతరం తన పొట్టమీద అతని చేయి నులివెచ్చగా జీరాడుతూండగా, అతని అనాచ్ఛాదితవక్షంమీద తల ఆన్చి...కొద్దిగా...కొద్దిసేపు..అలా...అలా...విశ్రమించాలని! కానీ, నో ఛాన్స్...

ఎందరి ఇళ్ళల్లోనో చూస్తుంటుందామె- భార్యాభర్తలకు బెడ్‌రూం కమ్ ఎటాచ్డ్! పిల్లలకు రీడింగ్ కమ్ బెడ్‌రూం సెపరేట్‌గా....ఇలా....ఆ దంపతులెంత అదృ

## సజీవం- సర్వాంగ సుందరం



నాటకరంగానికి, చిత్ర పరిశ్రమకు అవినాభావ సంబంధం ఉంది. నాటక రంగంలో విశేషానుభవం ఉన్న వారు చిత్రపరిశ్రమలో అవలీలగా రాణించగలరు. కాకుంటే వారికి సరైన అవకాశం లభించాలి. ఇటీవల నాటకరంగాన్ని, చిత్ర రంగాన్ని పోలుస్తూ ప్రముఖ దర్శకులు దాసరి నారాయణరావు ఇలా అన్నారు. నాటక రంగంలో ఆంగికం, వాచకం నుంచి నటీనటుల పర్సనాలిటీ వరకు అన్నీ బాగుండాలి. కానీ చిత్ర పరిశ్రమలో అలా కాదు ఫేస్ బాగుండకపోయినా మేకప్‌తో కవర్ చేసుకోవచ్చు. వాయిస్ బాగా లేకుంటే డబ్బింగ్ చెప్పుకోవచ్చు. కాళ్ళు బాగుండకపోతే వాటిని చూపించకుండా మేనేజ్ చేసుకోవచ్చు. ఇలా నచ్చని ప్రతి అంగాన్ని అందంగా కవర్ చేసుకోవచ్చు అంటూ నాటక రంగాన్ని సజీవమైనదిగాను, సినిమా రంగాన్ని సర్వాంగసుందరమైనదిగాను పోల్చారు.

\- సౌమిత్

ష్టవంతులో?! దాంపత్యానందాన్ని ఎంతెంతగా అనుభవిస్తారో గదా!

అప్పుడే ముదిమి వయస్సు వచ్చినట్లు ఫీలవ్వసాగిందామె. అలానీ, తాము కూడా అటువంటి అన్ని సౌకర్యాలుగల ఇల్లు అద్దెకు తీసుకుందామా? అంటే - తమకొచ్చే జీతం మొత్తం 'రెంటు'కే పెట్టాల్సివుంటుంది. ఇక జీవనం గడపటం, పిల్లల స్కూలు ఫీజులు వంటివి వెళ్ళడం కష్టమే!

ఎంతో అన్యమనస్కంగా, నిస్తేజంగా, భర్త సైతం సాంసారిక సౌఖ్యాన్ని తన నుంచి పొందుతున్నాడనీ, తనవలెనే, తనకంటే ఎక్కువగా అసంతృప్తి పొందుతున్నాడని ఆమెకు తెలుసు. తినే రెండు ముద్దలూ తృప్తిగా తినకపోతే ఆకలిగొన్నవానికి ఎంత అసంతృప్తిగా వుంటుందో, మాధుర్యం కొరవడిన తమ సంసారజీవితం అంత నిస్సారమనిపించసాగింది జ్యోతికి.

ఆలోచనలతో చాలాసేపటికి కానీ మాగన్ను నిద్రపట్ట లేదామెకు. అదే సమయంలో, భర్తకూడా తనవలెనే ఆలోచిస్తున్నాడని ఆమెకు తెలియదు!

* * *

"ఏవండీ! పిల్లలు పెద్దవారవుతున్నారు. అద్దె ఎక్కువయినా ఫర్వాలేదు. మూడుగదుల ఇల్లు ఎక్కడైనా చూడండీ!" ఉదయం పూట ఆఫీసుకెళ్ళే హడావుడిలోనున్న సాగర్‌కు హింటిచ్చింది జ్యోతి.

"ఓ నాలుగునెలలాగు జ్యోతీ! ప్రమోషన్‌లిస్ట్‌లో ఉన్నాను. జీతం కూడా పెరుగుతుంది. అప్పుడు చూద్దాం!"

అతనికీ 'ఇల్లు'మారాలనే వుంది. అయితే ముందు జాగ్రత్తకోసం చిట్టీలలోనూ, రికరింగు డిపాజిట్లలోనూ కమిటయివున్నాడతను.

ఓనాలుగు రోజులనంతరం -

ఆ సాయంత్రం ఇంటికొచ్చిన సాగర్ చెవిలో ఓ బాంబు పేల్చింది జ్యోతి గుసగుసగా!

"ఏవండీ, మనమ్మాయి పనిపెట్టింది!" అంటూ-

"నిజమా?" ఆశ్చర్యంగా అడిగాడతను.

అప్పుడే ఎంతో పెద్దవాడయినట్లుగా ఫీలింగుకలిగిందతనికి - ప్రకృతి తన మార్పులు తను చేసుకుంటూ పోతుంది. అది సహజం! అందులోనూ, ఆడపిల్లలు చూస్తూండగానే తోటకూరకాడల్లా ఎదిగిపోతూంటారు.

"చూశారా! నేను మిమ్మల్ని వేరే ఇల్లుచూడమని చెప్తూనే వున్నాను. మీరేమో ప్రమోషన్ లింకుపెట్టారు. ఇప్పుడు అమ్మాయేమో పెద్దదయి కూర్చుంది. అమ్మానాన్నలకు కబురుపెట్టాలి. నలుగురు వచ్చిపోవడానికి ఇప్పుడు ఇబ్బంది కదా! ముందు ముందు ఎన్నో అవసరాలు వస్తుంటాయి" ఎంతో ఆవేదనగా చెప్తోన్న జ్యోతి తలమీద చెయ్యివేసి లాలనగా నిమురుతూ అన్నాడతను "చూడు జ్యోతీ! పిల్లలకోసం, భవిష్యత్తులో కొన్ని అవసరాలు వస్తాయనే నేను ఎంతో ప్లాన్డ్‌గా జీవితం వెళ్లదీస్తున్న విషయం నీకు తెలుసుగా! కొన్ని కోర్కెలు చంపుకుంటేనే మనం గట్టెక్కగలం - ఇంత తొందరగా అవసరం ముంచుకొస్తుందని నేను ముందుగా ఊహించలేదుగా! ఇప్పుడు మాత్రం మునిగిపోయిందేముంది? వారంలోపు మరో అనుకూలమైన ఇంట్లోకి మారుదాం! సరేనా?"

అన్నట్లుగానే ఇళ్ళవేట మొదలుపెట్టాడు సాగర్. ప్రస్తుతం చెల్లిస్తోన్న అద్దెకు రెండింతల స్థాయిలో ఒక మంచి ఇల్లు అన్ని సౌకర్యాలుగలది దొరికింది రెండురోజుల్లోనే! తాత్సారం చేయలేదతను. వెంటనే అడ్వాన్సు ఇచ్చి మారిపోయారా ఇంట్లోకి!

ఇద్దరు పిల్లలకు సెపరేటుగా ఒక 'రూం' కేటాయించబడింది. దానివల్ల వారి చదువు కూడా ఏ ఇబ్బందులు లేకుండా కొనసాగుతోంది. చాలాసేపు ఎంతో సౌఖ్యంగా చదువుకుంటున్నారు వారు. ఎప్పట్నుంచో తండ్రి దృష్టికి తీసుకువచ్చారు పిల్లలు ఈ విషయాన్ని! అయితే, పరిస్థితుల్ని వారికి విడమర్చి చెప్పేవాడు సాగర్.

ఇప్పుడు సాగర్, జ్యోతిలకు సెపరేట్ 'బెడ్‌రూం'వుంది. అయితే, పేరుకు మాత్రమే అది! తామేం పడుచు దంపతులు కాదు కదా, రాత్రి తొమ్మిది కాగానే ఠంచనుగా గదిలోకి దూరి తలుపులు వేసుకోవడానికి! ఎదిగిన పిల్లలున్నారు - పైగా, వారు ఎంతో శ్రద్ధగా రాత్రి పదకొండుగంటలవరకు చదువుకుంటున్నారు. అయినా, గతం కంటె కొంత నయం - తలుపులు మూయకపోయినా, ఏ అర్ధరాత్రో, మెలకువవస్తే భార్యను తట్టి లేపుతాడు సాగర్! పగలు పనిలో సతమతమయివుండటం వలన, బాగా అలసిపోయి వున్నందున, అన్యమనస్కంగానే సహకరిస్తుందామె అతనికి. అతను నొచ్చుకుంటాడేమోనని ఆమె సంశయం!

అప్పుడప్పుడు నిర్మొహమాటంగా చెప్తుందామె -

**రెండుచేతులు కలిస్తేనే చప్పట్లన్నట్లు - ఒక్కోసారి ఆలోచనలతో సతమతమవుతూ వుంటాడతను - 'అమ్మాయి పెళ్ళి చేయాలి! మంచి సంబంధం చూడాలి! కట్నం ఎంత ఇవ్వవలసి వస్తుందో?'నని - 'అబ్బాయి ఎమ్‌సెట్‌కి ప్రిపేరవుతున్నాడు. మెరిట్‌మీద సీటు వస్తే ఫర్వాలేదు. లేకపోయినా, పేమెంటు సీటుకు డబ్బు జమచేయాలి!' ఒకేసారి రెండుబాధ్యతలు!! ముందు జాగ్రత్తగా కొంత కూడబెట్టాడతను.**

"ఇప్పుడొద్దండీ! ప్లీజ్!!" అంటూ-

రెండు చేతులు కలిస్తేనే చప్పట్లన్నట్లు - ఒక్కోసారి ఆలోచనలతో సతమతమవుతూ వుంటాడతను- 'అమ్మాయి పెళ్ళి చేయాలి! మంచి సంబంధం చూడాలి! కట్నం ఎంత ఇవ్వవలసి వస్తుందో?'నని - 'అబ్బాయి ఎమ్‌సెట్‌కి ప్రిపేరవుతున్నాడు. మెరిట్‌మీద సీటు వస్తే ఫర్వాలేదు. లేకపోయినా, పేమెంటు సీటుకు డబ్బు జమచేయాలి!' ఒకేసారి రెండు బాధ్యతలు!! ముందు జాగ్రత్తగా కొంత కూడబెట్టాడతను. ఆ 'ఎమౌంట్' సరిపోతుందో? లేదో?? లేకపోతే అప్పుచేయాలి! ఇవే... ఇవే...సమస్యలు వేధిస్తున్నాయతన్ని - అప్పుడు దగ్గర చేరిన భార్యామణికి - 'సారీ, జ్యోతీ!' అంటూ చెప్పి తప్పించుకుంటాడతను. చీకటిలో ఆమె నిరాశ అతనికీ, అతని భావాలు ఆమెకూ కన్పించవు. అలాని, తన సమస్య ఇదీ...అని భార్యముందు బయటపెడ్దామా! అంటే ఆమె నొచ్చుకుంటుందేమోనని - కుటుంబసమస్య తనే తీర్చాలి కనుక, తనలోనే నిమగ్నం చేసుకుంటాడతను ఆలోచనలన్నీ! అయితే తనకొస్తోన్న ఆలోచనలు అదే సమయంలోనే కాకపోయినా, వేరే సమయంలోనైనా భార్యకు వస్తాయని అతనికి తెలియదు.

* * *

అన్నీ సవ్యంగానే జరిగి కొడుకుకు మెరిట్ మీద ఇంజినీరింగ్ సీటు వచ్చింది. అయితే, హైదరాబాద్‌లో కాకుండా, విజయవాడ కాలేజీకి ఎలాట్ చేశారు ప్రిఫరెన్స్ ప్రకారం. ఏదైతేనేం - ఒక సమస్య సజావుగా పరిష్కారమయిందనే ఆనందంలో వుండగానే కూతురుకు మంచి సంబంధమే కుదిరింది. అన్నీ తను భరించే స్థాయిలోనే జరగడం మధ్యతరగతి వ్యక్తికి అంతకు మించిన పరమానందమేముంటుంది? అబ్బాయి బి.ఇడి. టీచరు. చాలు! అమ్మాయి 'లైఫ్'కు ధోకావుండదిక!

రంగరంగ వైభవంగా కాకపోయినా, కూతురు వివాహం 'బాగా'నే జరిపించాడు సాగర్.

ఇక ఆ 'ముచ్చట' కూడా సంప్రదాయం ప్రకారం జరిపించాలి కనుక 'ఆ' ఏర్పాట్లు కూడా జరిపించడంలో నిమగ్నమైపోయారు జ్యోతి, సాగర్‌లు. ఇక, అమ్మాయి, అల్లుడు రాకపోకలు సాగిస్తే తమ 'బెడ్‌రూం' త్యాగం చేయాలి ఆ 'కుర్ర'జంటకు. వయస్సు పైబడుతున్నట్లు, ఎంతో పెద్దరికపు స్థాయి కెదిగినట్లు అనిపించసాగింది సాగర్‌కు.

మొదటిరాత్రి- కూతురుకి అలంకారం స్వయంగా చేయసాగింది జ్యోతి. ఎందు కనో, ఆ పక్కకు చేరుకున్న సాగర్‌కు కూతురుకు హితబోధ చేస్తున్న జ్యోతి మాటలు వినబడి, ఠక్కున ఓ చెవిపడేశాడు సాగర్.

"చూడమ్మా! మా వివాహం అయిన ఏడాదికే అన్నయ్యా, మరో ఏడాదికే నువ్వూ పుట్టుకొచ్చారు. ఇలా అంటున్నానని ఏమీ అనుకోకు - ఒక తల్లిగా కాకుండా, స్నేహితురాలిగా చెప్తున్నాననుకో! నేనూ, మీ నాన్న 'ఎంజాయి' చేసింది తక్కువ. అలాగని, మధురమైన మాతృత్వాన్ని కించపరుస్తున్నాననుకోకు! ముసలివాళ్ళు, కన్నవాళ్ళు త్వరగా బిడ్డల్ని కనమని, పెళ్ళిచేయగానే పిల్లల్ని పోరుపెడుతూంటారు. నా అనుభవం ప్రకారం నేనందుకు వ్యతిరేకం ఇది లోకవిరుద్ధమన్పించవచ్చు. కనీసం ఓ ఐదేళ్ళు మీరు పిల్లల్ని కనకుండా జాగ్రత్తలు తీసుకోండి. 'ఏకాంతాన్ని' ఎంజాయి చేయండి. పిల్లలు కలిగితే బాధ్యతలు - ఎన్నో అవాంతరాలు - అందుకే. ఈ తల్లి ప్రేమతో చెప్తోన్న పెద్ద సలహాను

## ముందు చూపు

"కొట్టానంటే నోట్లో ఉన్న పళ్ళన్నీ రాల్తాయి... తెల్సా" అన్నాడు ఒకడు చేతులు పైకి మడుచుకుంటూ.

"నేను లాగి ఒక్కటిచ్చుకున్నానంటే మొత్తం అరవై నాలుగు పళ్ళూ రాల్తాయి... ఏవనుకుంటున్నావో ఏమిటో...?" అన్నాడు రెండోవాడు యమకూల్‌గా.

ఇద్దరి సంభాషణ వింటున్న మూడోవాడికి విషయం అర్థం కాలేదు.

"నాకు తెలీక అడుగుతాను... నోట్లో ఉండేవి ముప్పై రెండు పళ్ళేగా... మరి అరవైనాలుగంటారేంటి మీరు?" అంటూ అడిగాడు సస్పెన్స్ భరించలేక.

"మధ్యలో నీలాంటి టింగరి వెధవ ఎవరో కల్పించుకుంటాడని... ముందు గానే లెక్కేసి మొత్తం కలిపి చెప్పా" అన్నాడా రెండోవాడు ఇంకా కూల్‌గా.

-'రాజా'

ఆచరించగలవని అనుకుంటాను. ఇదంతా నీ 'సుఖం'కోరే చెప్తున్నాను" ఎంతో అనురాగంగా పూలజడ అల్లుతూ చెప్తోంది జ్యోతి.

అందుకే, అంటారు తల్లిని మించిన మంచి సలహాదారులుండరని! ఎంతో మెచ్చుకున్నాడు జ్యోతిని సాగర్ మనస్సులోనే!

* * *

అమ్మాయి అత్తవారింటికి వెళ్ళాక తేలిగ్గా ఊపిరిపీల్చుకున్నాడు సాగర్. ఒక పెద్దబాధ్యత తీరినట్లుగా వుందతనికి! ఆడపిల్లంటే 'ఆడ'పిల్లేగా ఏనాటికైనా!

ఉదయం ఆఫీసుకెళ్ళేటప్పుడు అన్నాడు జ్యోతితో - "పిల్లలు లేరుగా! మనిద్దరికీ ఇంత ఇల్లు అవసరమా!" అని.

"మీ తెలివి మండినట్లే వుంది. మనకు అల్లుడొచ్చాడు. వస్తూవుంటాడు అమ్మాయితో! అయినా మనకింకేం బాధ్యతలున్నాయి" చిరాగ్గా అందామె.

"అవును కదూ! మనం ఇల్లు కట్టేవరకూ, ఈ ఇంటి ఓనరు ఖాళీ చేయమనే వరకూ మారొద్దు!" గొణుక్కుంటున్నట్లు అంటూ బయటకెళ్ళబోయాడు.

"ఏవండోయ్, ప్రియమైన శ్రీవారూ!" పిలించిందామె ఎంతో గోముగా.

ఆ పిలుపుకు తల వెనక్కు తిప్పాడు ఏవిటన్నట్లు! ఎంతో కొత్తగా, హస్కీగా వినిపించిదతనికి ఆ పిలుపు.

"సాయంత్రం త్వరగా రమ్మని అభ్యర్థిస్తున్నాను!" నాటకీయఫక్కీలో అందామె.

ఎందుకన్నట్లు ప్రశ్నార్థకంగా మొహం పెట్టిన అతనితో తిరిగి అందామె.

"మీ పని పట్టడానికి! పిచ్చిమొద్దూ!!" అంటూ లోపలికి తుర్రుమంది తూనీగలా.

ఆ సమయంలో పెళ్ళయి అత్తవారింటికెళ్ళిన కూతురి తల్లిలా కన్పించలేదు జ్యోతి సాగర్‌కంటికి.

ఆ సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి చేరిన సాగర్‌కు ఎంతో ఆహ్లాదకర వాతావరణం స్వాగతం చెప్పింది.

అప్పటికే ఎంతో ఫ్రెష్‌గా తయారయినట్లున్న జ్యోతి తలనిండా విరజాజులు ధరించింది. దాదాపు పందగ్రాముల తూకం వుంటాయేమో ఆ విరజాజులు ముక్కుపుటాలదరగొట్టేలా సువాసనలీనుతున్నాయవి. ఎప్పుడో పెళ్ళయిన కొత్తలో - అంటే, దాదాపు రెండు దశాబ్దాల క్రితం 'అలా' తయారయింది జ్యోతి. అయితే, అప్పటికీ, ఇప్పటికీ ఒకటే మార్పు - అప్పుడేమో 'కన్య'గా సిగ్గులొలకబోస్తూ, తనకు కొద్దిపాటి అభ్యంతరాలతో 'సర్వం'పప్పజెప్పేది. ఇప్పుడేమో, వయస్సు తెచ్చిన హుందాతనపు చిలిపిదనంతో, అరమగ్గిన జామపండులా, ప్రౌఢపరువాలతో, ఎంతో ఆరిందాలా, అన్నీ తెలిసిన 'లలన'గా తనను కవ్విస్తోంది. రెచ్చగొడ్తోంది.

ఒకసారి తను ముచ్చటపడి పెద్దపొట్లం నిండా మల్లెపూలు తెచ్చాడు. అయితే, కొన్ని మాత్రమే తను పెట్టుకుని, మరికొన్ని కూతురి జడలో తురిమి, మిగిలినవి మాలకట్టి మరుసటిరోజు ఉదయానే దేవుని పటానికి వేయవచ్చని తడిగుడ్డతో చుట్టిపెట్టింది.

"అవన్నీ నువ్వు పెట్టుకుని, నా 'ముచ్చట' తీరుస్తావనుకున్నా డార్లింగ్!" ఆ రాత్రి చెవిలో మెల్లగా, మత్తుగా అంటోన్న తనతో-

"మీరు పిల్లలున్నారన్న సంగతి మరచిపోతున్నారు. వారి ముందు అవన్నీ తలనిండా పెట్టుకుని, గదిలో దూరితే ఏమన్నా గౌరవముంటుందా? వారిమీద ఏ విధమైన ప్రభావం పడటం నా కిష్టం లేదు. మీరు కూడా ఆలోచించండి!" ఎంతో ఆలోచనాదృక్పథంతో అందామె.

"మన వయస్సంతా 'వృథా' అయిపోతోంది దేవీ!" అంటోన్న తన బుగ్గమీద లైటుగా, చప్పుడు కాకుండా ఓ ముద్దుపెట్టి-

"మన బాధ్యతలన్నీ తీరిపోయాక మనకెంతో ఏకాంతం! ఇక, అప్పుడు మనదే రాజ్యం!" అంటోన్న ఆమెను యాంత్రికంగానే ఆక్రమించుకున్నాడు. తన కోర్కె తీర్చుకున్నాడు చప్పగా ఆ నీరవనిశ్శబ్ద నిశీధి సమయంలో-

ఇది గతం-

ప్రస్తుతానికొస్తే-

"శ్రీవారికి ప్రేమపూర్వక సుస్వాగతం చెప్తోంది ఈ జ్యోతి" కొంటెగా కొద్దిగా వంగి స్వాగతం చెప్పే రీతిలో అంటోన్న జ్యోతివైపు చూశాడు సాగర్.

పైట 'ఎద' మధ్యనుంచి భుజం మీదకు జీరాడుతోంది. గమనించినా సర్దుకోలేదు. ఎంతో అనుభవం గడించినట్లు నిండుగా 'సవాల్' చేస్తోన్నాయి పొంకాలు.

గట్టిగా బిగించాడు కౌగిలిలో జ్యోతిని సాగర్.

"ఏవిటి విశేషం? అంతా అయిపోయి, వయస్సుడిగాక..." అంటోన్న అతని పెదాలను తన పెదాలతో బంధించింది. ఆపైన -

"ఏమీ కాలేదు. అసలు సిసలు రసరమ్యరాజ్యంలో విహరించేది ఇప్పుడే! బాధ్యతలన్నీ తీరాయి. ఎంతో ఆనందంగా, మనస్ఫూర్తిగా, అన్నీ మరచి..." అంటోన్న ముడతలు పడి, ఎంతో అనుభవంతో రాటుదేలిన నడుం చుట్టూ చేతులు వేసి నొక్కుతూ-

"అన్నీ విడిచి..." అంటూ పూరించబోయిన సాగర్ ఎదలో సిగ్గుగా, ఆ వయస్సును కొద్దిగా విస్మరించి తలదాచుకుని - 'ఛీ...' అన్న జ్యోతి అణువణువునూ ఆ రాత్రి నలిపివేసే విధం తలచుకుంటుంటే ఎంతో ఉత్తేజం కలగసాగింది సాగర్‌కు.

"ముందు మీరు అర్జంటుగా స్నానం చేసిరండి! భోజనం చేద్దాం!" ఊహల్ని చెదరగొడ్తూ చెప్పింది జ్యోతి.


ఆ రాత్రి - ఏకాంత ప్రదేశంలో మధ్యవయస్సులోపడ్డా, తొలినాటి మధురగడియలను మించి రతీమన్మధుల్లా 'బెడ్'ను పావనం చేశారా జంట.

మనస్సు నిండా మధురోహలు నింపుకుని, మనస్సులోనే అంతా వుందని భావించుకుని, ఇక ముందు రోజులు తమవేననుకుంటూ కుర్రకారు శృంగారాన్నే వెక్కిరించేలా, ఎవరన్నాఏమన్నా అనుకుంటారేమోననే భావనల్ని పక్కకు పెట్టారు. ముద్దుల చప్పుడుకు హద్దులు చెరిపేసి, వారు సైతం చెలరేగి, పేట్రేగి, ఎన్నాళ్ళనుంచో, అణచి పెట్టిన కోర్కెల జ్వాలను పైకిలేపి, యాంత్రికత్వానికి వీడ్కోలు పలికారు. అందివచ్చిన ఏకాంతసమయాన ఒకరునొకరు అల్లుకుపోయారు.

## లవ్ లెటర్, లీవ్ లెటర్

**చూ**డండీ! మనం ఒకేరోజు రెండు, మూడు ఉత్తరాలు రాసేటప్పుడు ఎవరికి రాసిన ఉత్తరాన్ని ఆ అడ్రసు కవరులో పెట్టకుండా పొరపాటున ఒకరి ఉత్తరాన్ని మరొకరి అడ్రసు కవరులో పెడితే కొంపలు మునుగుతాయి. ఒక్కొక్కప్పుడు పెద్ద ప్రమాదాలే జరుగుతాయి.

ప్రఖ్యాత సాహిత్యకారుడు, చిత్రకారుడు అయిన అడవి బాపిరాజుగారు బందరు నేషనల్ కాలేజికి ప్రిన్సిపాల్‌గా వుండేవారు. ఆ కాలేజికి ప్రసిద్ధ ఆంధ్ర మహానాయకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారు కార్యదర్శి.



ఒకసారి బాపిరాజు ఏదో సొంతపనిపై వూరు వెడుతూ తనకు మూడు రోజులు సెలవు ఇమ్మని కాలేజీ సెక్రటరీ పట్టాభిగారికి ఒక లేఖ, మూడురోజులపాటు విరహం తప్పదని, తలుపులు జాగ్రత్తగా వేసుకు పడుకోమని భార్యకు మరొక ఉత్తరం రాసి, వాటిని పొరపాటున పట్టాభిగారి లేఖను భార్యకు, భార్య ఉత్తరం పట్టాభిగారి కవరులో పెట్టి పోస్టు చేశారు. ఇంకేమున్నది? కొంప మునిగింది!

పట్టాభిగారికి వచ్చిన ఉత్తరంలో "ప్రాణేశ్వరీ! వూరికి వెడుతున్నాను. ఈ మూడురోజులూ వియోగం, విరహవేదన తప్పవు..." వగైరా ప్రేమలేఖలో వుండే పదా(ర్థా)లన్నీ ఉన్నాయి. సాధారణంగా ప్రేయసీ ప్రియుల లేఖలలో వారి పేర్లతో సంబోధన చేయరు. "ప్రియా!" అనో, ఇంకా ఏవేవో ముద్దుపేర్లతోనో సంబోధన ఉం టుంది. చివర కూడా మామూలు పేరుతో సంతకం కాకుండా, వేరే ముద్దుపేరే వుంటుంది.

అందువల్ల ఆ లేఖ ఎక్కడ నుంచి వచ్చిందీ పట్టాభిగారికి మొదట బోధపడలేదు. ఆ లేఖను 'కృష్ణాపత్రిక' ఎడిటర్ ముట్నూరి కృష్ణారావుగారికి, పట్టాభిగారు చూపించేసరికి ఆయన దస్తూరి గుర్తుపట్టి, "ఇది బాపిరాజు ప్రేమలేఖ! మీకెలా వచ్చింది?" అంటే, అప్పుడు ఉభయులకూ అర్థమైంది- 'లవ్ లెటర్, లీవ్ లెటర్' తారుమారు అయినాయని. పాపం! పట్టాభిగారికి రాసిన లీవ్‌లెటర్ బాపిరాజు గారి భార్యకు చేరి ఉంటుంది- మూడురోజులపాటు సెలవు ఇమ్మని- అదికూడా అర్థవంతంగానే వుందికదా! అందుచేత, లేఖలను కవర్లలో పెట్టేటప్పుడు ఎందుకయినా మంచిది! మరొకసారి చూసుకోండి!

**-తుర్లపాటి కుటుంబరావు**